ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -262 | పేజీలు - 8 వెల - 03/- | సోమవారం 05 జనవరి 2026

# భోగాపురం కల సాకారం..

## ల్యాండైన తొలి విమానం



**విజయవంతంగా పూర్తయిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్**
**విమానంలో ప్రయాణించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**
**96 శాతానికి పైగా పూర్తయిన ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు**
**జూన్ 26న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు**
**2014-19 లోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం**
**రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు**



విజయనగరం**జనవరి, 4, (రిపబ్లిక్ న్యూస్):**
విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఇవాళ ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, **మిగతాది 2లో...**



# న్యూయార్క్ జైలుకు మదురో

**వెనిజులా అధ్యక్షురాలిగా రోడ్రిగుయెజ్**
**అమెరికా చర్యను తప్పుపడుతున్న ప్రపంచ దేశాలు**
**ఖండించని మోడీ సర్కార్‌నేడు భద్రతామండలి సమావేశం**
**క్యూబా, మెక్సికో, కొలంబియాకు ట్రంప్ బెదిరింపులు**
**న్యూయార్క్ కోర్టులో తన అరెస్టుపై మదురో పిటిషన్**



వాషింగ్టన్/కారకాస్ : కారకాస్‌లో అమెరికా దళాలు నిర్బంధించిన వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో ప్రస్తుతం న్యూయార్క్ జైలులో ఉన్నారు. ఆయనను అమెరికా ప్రభుత్వం జైలు వంటి డిటెన్షన్ సెంటర్‌కు తరలించింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ద్వారా వచ్చిన డబ్బుతో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న (నార్కో-టెర్రరిజం) ఆరోపణపై అక్కడ మదురోను విచారిస్తారు. మదురో దంపతులను సోమవారం న్యాయస్థానం ముందు హాజరు పరుస్తారని తెలుస్తోంది.**మిగతాది 2లో...**

# అసెంబ్లీ సాక్షిగా రేవంత్ అబద్ధాలు

**కేసీఆర్ వల్లే నష్టమంటూ**
**తప్పుడు మాటలు**
**బాబుకు చెప్తే రాయలసీమ ఆపారని అబద్ధాలు**
**ఏపీ వాళ్లే తప్పంటున్నారు..**
**సిగ్గుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి**
**కేసీఆర్ ఆధ్వర్యంలో మరో జలపోరాటం: హరీశ్**

హైదరాబాద్, **జనవరి, 4, (రిపబ్లిక్ న్యూస్):**
నదీ జలాల్లో తెలంగాణ వాటాకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షగా అబద్ధాలు చెప్పారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ వల్లే నష్టం జరిగిందంటూ తప్పుడు మాటలు మాట్లాడారని, సభలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించారని మండిపడ్డారు. ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్ర**మిగతాది 2లో...**



## 2036 ఒలింపిక్స్ కోసం

# ప్రయత్నిస్తున్నాం

## : ప్రధాని మోదీ

**వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ**
**భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు**



**జనవరి, 4, (రిపబ్లిక్ న్యూస్):**
భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. **2లో...**

## కృష్ణా జలాలపై త్వరలోనే

# వాస్తవాలు వివరిస్తా

**రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని**
**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య**
**రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం**
**కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు**
**వివరిస్తానన్న సీఎం చంద్రబాబు**



హైదరాబాద్**జనవరి, 4, (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు **మిగతాది 2లో...**

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎమ్మెల్సీ నవీన్ రావు విచారణ

**నిందితులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై ప్రశ్నలు**
**ఇది రాజకీయ కుట్ర అని ఆరోపణలను ఖండించిన నవీన్ రావు**
**కేసీఆర్, కేటీఆర్‌లనూ సిట్ విచారించే అవకాశం**
**కీలక దశకు చేరుకున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు**



హైదరాబాద్**జనవరి, 4, (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. నవీన్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారించింది. ఆదివారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు ఆయన వాంగ్మూలం నమోదు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రణీత్ రావు, శ్రవణ్ కుమార్‌లతో నవీన్ రావుకు సంబంధాలున్నాయనే ఆరోపణల **మిగతాది 2లో...**

# రాజ్యాంగం చలనశీల ఆలోచనల సమాహారం

**సవరించుకునే హక్కు రాజ్యాంగ నిర్మాతలే కల్పించారు : వెంకయ్యనాయుడు**
**'ముక్కలైన స్వాతంత్ర్యం', 'మన రాజ్యాంగం- మన ఆత్మగౌరవం' పుస్తకాల ఆవిష్కరణ**



విజయవాడ **జనవరి, 4, (రిపబ్లిక్ న్యూస్):**
రాజ్యాంగం పట్ల విశ్వాసమంటే.. దానిలోని అన్ని విషయాలనూ పూర్తిగా నమ్మి, ఆచరించేందుకు సిద్ధపడటమేనని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. బీజేపీ నాయకుడు రామ్‌మాధవ్ ఆంగ్లంలో రచించిన 'ముక్కలైన స్వాతంత్ర్యం', 'మన రాజ్యాంగం-మన ఆత్మగౌరవం' పుస్తకాల తెలుగు అనువాదాలను ఆదివారం విజయవాడ పుస్తక మహోత్సవంలో వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు**మిగతాది 2లో...**

# 108 అంబులెన్సులపై వైసీపీది తప్పుడు ప్రచారం

**రణస్థలం ఘటనలో 7 నిమిషాల్లోనే అంబులెన్స్ చేరిందన్న మంత్రి సత్యకుమార్**
**గత ప్రభుత్వ హయాంలోనే 300 అంబులెన్సులు మూలనపడ్డాయని ఆరోపణ**
**కొత్త అంబులెన్సులను చూపిస్తూ వైసీపీ ఆరోపణలను తిప్పికొట్టిన నేతలు**



# నల్లమలసాగర్‌పై న్యాయపోరాటం...

## సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

**న్యాయ నిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు**
**కేంద్రం అనుమతులివ్వకుండా ఆదేశించండి**
**పిటిషన్‌లో కోర్టును కోరిన రాష్ట్ర ప్రభుత్వం**



హైదరాబాద్**జనవరి, 4, (రిపబ్లిక్ న్యూస్):**
గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు సీనియర్ న్యాయ నిపుణులతో చర్చలు జరిపింది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.**మిగతాది 2లో...**

## పాములపాడులో డైనమిక్ లీడర్ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

# జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ కురువ రమేష్.

**పాములపాడు జనవరి 4 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులో ప్రభుత్వ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఉ నందికొట్కూరు నియోజవర్గ యువ నాయకుడు కురువ.రమేష్ ఆధ్వర్యంలో డైనమిక్ లీడర్ ఉ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలను నాయకులు, కార్యకర్తల మధ్యన ఘనంగా నిర్వహించడం జరిగింది.పాములపాడులో బైరెడ్డి అభిమానులు, కూటమి నాయకుల, కార్యకర్తల సమక్షంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు సందర్భంగా టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ ఆధ్వర్యంలో భారీ కేక్ ను కటింగ్ చేసి ఒకరికి, ఒకరు తినిపించుకొని సంతోషంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలలో చిన్నారులు కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. అనంతరం ప్రభుత్వ టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్ కురువ. రమేష్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి కరివేన ఎస్.ఆర్.బీ.సీ. కాలనీలోని, మానవతా నిలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు, అనాధలకు ఈ చలికాలంలో కప్పుకోవడానికి బెడ్ షీట్లు, మరియు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు కే.రమేష్ మాట్లాడుతూ మన రాయలసీమ పులి ఉ నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వారసురాలు, తండ్రిలోని మంచితనాన్ని పునికిపుచ్చుకొని కష్టాల్లో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ అన్ని రకాలుగా సహాయం అందిస్తున్న నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని కోరుకుంటూ, గొప్ప గొప్ప పదవులు చేపట్టి, ప్రజలకు మంచి సేవ చేయాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాండ్ల సురేష్, కురువ వెంకటేశ్వర్లు, సునీల్, ఈశ్వర్, రంజిత్, కురువ.నాగరాజు, చింటూ, శివ, టైలర్ వెంకటస్వామి, మధు, అలిభాష, లింగాల మల్లికార్జున, సుభాన్, శ్రీనివాసులు, చిన్న, భరత్, నాగరాజు, శాంతరాజు, మానవతా నిలయం వృద్ధాశ్రమం నిర్వాహకులు యుగంధర్, వృద్ధులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట



**మహానంది, జనవరి4, (రిపబ్లిక్ న్యూస్).**తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట వేసే సిద్ధాంతం కొనసాగుతుందని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం మహానంది లోని ఎస్ వి ఆర్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు చేసిన సేవలు ఎనలేనివన్నారు. సుపరిపాలన తొలి అడుగులో వారి సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,సీఎం చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ వారి సేవలను గుర్తించి ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, టిడిపి మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు, క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ భాష్యం రాముడు గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు క్రాంతి కుమార్ యాదవ్, మాజీ మండలాధ్యక్షులు నాగభూపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,టీడీపీ నేతలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని

# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరిక**

**- డీఐజి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా చర్యలు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 4)** జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా కర్నూలు పోలీసులు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. డీఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వ్యక్తులు, చెడు నడత కలిగిన వారిని పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని వారికి సూచించారు.భవిష్యత్తులో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు స్పష్టంగా హెచ్చరించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ శాఖ కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

## పార్టీ బలోపేతం కోసం కమిటీల నియామకం

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా వై.మధు సుధన్ రెడ్డి,**

**నగర అధ్యక్షుడిగా షేక్ ఇమామ్ వలి నియామకం**

**అనంతపురం కార్పొరేషన్, జనవరి 04,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ జిల్లా, నగర అధ్యక్షుల జాబితాను విడుదల చేశారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా వై.మధు సూదన్ రెడ్డి, అనంతపురం నగర అధ్యక్షులుగా షేక్ ఇమామ్ వలి లను నియామకం చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కేసి వేణుగోపాల్ గారు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు వారి జాబితా ను విడుదల చేశారు. వారి మీద నమ్మకంతో జిల్లా, నగర అధ్యక్ష పదవి ఇచ్చినందుకు జాతీయ నాయకులు రాహుల్ గాంధీ గారికి, సోనియా గాంధీ గారికి, ప్రియాంక గాంధీ గారికి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారికి, శ్రీ కేసి వేణుగోపాల్ గారికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి గారికి, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి గారికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు అందరికీ పేరు, పేరున వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలు, ముఖ్య పట్టణాలకు కలిపి 41 మంది అధ్యక్షుల పేర్లను ఏఐసీసీ ప్రకటించింది. వీరి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటనలో స్పష్టం చేశారు కేసీ వేణుగోపాల్. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా, పరోక్షంగా, సోషల్ మీడియాలలో పెద్ద ఎత్తున శు భాకాంక్షలు తెలియజేయడం పై వారికి ధన్యవాదాలు తెలిపారు.


కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా వై.మధు సుధన్ రెడ్డి


నగర అధ్యక్షుడిగా షేక్ ఇమామ్ వలి



# పేదలకు అండగా ఎర్రజెండా

**- ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి:-జిల్లా నాయకులు**

**పాములపాడు జనవరి-4 రిపబ్లిక్ న్యూస్:-**
భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరంలో జనవరి 18న జరిగే లక్షలాదిమంది బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు, తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ లు పిలుపునిచ్చారు. ఆదివారం పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామంలో శాఖ సమావేశం నాగేంద్ర అధ్యక్షతన శాఖ కార్యదర్శి ఏసేపు జండావిష్కరణ చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న రమేష్ బాబు,టి. ప్రతాప్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అనేకమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఏర్పడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అనేక పోరాటాలు త్యాగాలు నిర్బంధాలు ఎదుర్కొని బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమికొట్టిన చరిత్ర ఒక సీపీఐకే ఉందన్నారు. నుండి నేటి వరకు పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా తెలంగాణ సాయుధ పోరాటంలో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీదే అని అన్నారు. వంద సంవత్సరాలుగా రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం, పేదలకు కూడుగూడు, విద్య, వైద్యం అందాలని అనేక పోరాటాలు నిర్వహిస్తూ నేడు అశేష ప్రజానీకంతో ఖమ్మంలో లక్షలాదిమంది పాల్గొనే బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అందులో ప్రపంచ దేశాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారని, ఈ బహిరంగ సభ విజయవంతం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శాఖ సమితి సభ్యులు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# క్రీడాకారులకు కిట్లు అందజేసిన బుట్టా రేణుక





**ఎమ్మిగనూరు, జనవరి, 4(,రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని బుట్టా ఫౌండేషన్ కార్యాలయంలో, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కబడ్డీ మరియు వాలీబాల్ క్రీడా రెండు జట్లకు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు క్రీడా కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది, క్రీడలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమం బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు కిట్లను స్వయంగా అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆమె వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ, యువతను సరైన దారిలో నడిపించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల నుంచే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు వెలువడాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. బుట్టా ఫౌండేషన్ ద్వారా క్రీడలు మాత్రమే కాకుండా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవల రంగాల్లో కూడా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో యువత అభివృద్ధి లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.బి ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్ష రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు కె ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి , మునిసిపల్ వైస్ చైర్మన్ ఉ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు , ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి కోరిశెట్టి మధుబాబు ,ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి ,సోగనూరు ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి ,గుడికల్ అల్తాఫ్ , పట్టణ కార్యదర్శి గురువ మాభాష , ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బజారి మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు,గోనెగండ్ల మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గంజహళ్లి ముల్లా రఫీక్ , మాజీ కౌన్సిలర్ చేనేత మల్లి ,నాయకులు కడివేళ్ల మాజీ సర్పంచ్ కృష్ణ , కోటేకల్ పాపన్న ,బనవాసి ఫారం రాజ్ కుమార్ , పెద్ద మరివీడు రామకృష్ణ,సోగనూరు ఈడిగ ప్రతాప్ గౌడు , కనకవీడు చంద్రశేఖర్ ,కడివేళ్ళ ఉరుకుంద గౌడ,5వ వార్డు ఇబ్రహీం , 8వ వార్డు నాయకులు యోహాను , (ఎల్లప్ప) బండారి రవికుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు, బుట్టా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా ఏర్పాటు చేసే దాకా ఉద్యమం

**మహా పాదయాత్రకు బయలుదేరిన**

**జేఏసీ నాయకులు, ప్రజలు**

**ఆదోని అగ్రికల్చర్, జనవరి 4** జిల్లా ఏర్పాటు చేసేదాకా ఉద్యమం ఆగదని ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు అన్నారు. వారు చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం 50వ రోజుకు చేరుకున్నాయి. దీంతో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో మహా పాదయాత్రకు ఐదు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు కదలి వచ్చారు. భీమాస్ కూడలిలో దీక్ష శిబిరం నుంచి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన స్మారక స్థూపం వరకు పాదయాత్రగా కదిలివచ్చారు. ఎనిమిది కిలోమీటర్లు మేర వివిధ వర్గాల ప్రజా సంఘాలు, మహిళలు, విద్యార్థి, యువజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, అగ్రిఇన్పుట్స్ ఎంప్లాయిస్, బైక్ మెకానిక్స్, టైలర్లు, గంగపుత్ర సంఘం, సీపీఐ నాయకులు ఆదోని జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు. జేఏసీ నాయకులు రఘురామయ్య, లలిత జితేంద్ర, అశోకనందరెడ్డి, వీరేశ్, కృష్ణమూర్తి గౌడ్, నూర్ అహ్మద్, వాల్మీకి సాయిప్రసాద్, కోదండ, దస్తగిరి, భూపేశ్ మాట్లాడుతూ ఆదోనిని జిల్లాగా ప్రకటించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. జిల్లాల పునర్విభజనలో కొంతమంది రాజకీయ నాయకులు స్వార్థంతో ఆదోని జిల్లా కాకుండా అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయ బండారి హనుమంతు, జగన్ సుధాకర్ కూర్చున్నారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు తిరుమలేశ్, ఉదయ్, రమేష్ బాబు, అయ్యాలప్ప, వెంటనేష్ పాల్గొన్నారు.



# పథకాలపై ప్రజల్లో స్పష్టత తీసుకురావాలి

## సామాజిక మాధ్యమాల ప్రభావకులతో కమిషనర్ పి. విశ్వనాథ్ సమావేశం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 4)**
నగరంలో అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్‌యస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపియస్) పథకాల ఆవశ్యకతను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు విస్తృతంగా వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. ఆదివారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సామాజిక మాధ్యమాల ప్రభావకులకు ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ఉ సర్)పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆధునిక కాలంలో సామాజిక మాధ్యమాలు ప్రజలను వేగంగా అనుసంధానించే శక్తివంతమైన వేదికలుగా మారాయని తెలిపారు. వీటిని సక్రమంగా వినియోగిస్తే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి స్పష్టత తీసుకురావచ్చని అన్నారు. ఎల్ఆర్‌యస్ ద్వారా అనధికార లేఔట్లను, బిపియస్ ద్వారా అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని వివరించారు. నిర్ణీత గడువు లోపు దరఖాస్తు చేసుకుంటే జరిమానా తక్కువగా ఉంటుందని, గడువు మించితే ఆర్థిక భారం పెరుగుతుందని హెచ్చరించారు. ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడంలో సామాజిక మాధ్యమాల ప్రభావకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. అలాగే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ఉ సర్) ద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, లోపాల్లేని విధంగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసినట్లు చెప్పారు. 2002లో నిర్వహించిన ఇంటెన్సివ్ రివిజన్ నాటి ఓటర్ల జాబితాను, ప్రస్తుతం ఉన్న 2025 ముసాయిదా ఓటర్ల జాబితాతో సరిపోల్చే ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.

బిఎల్వోలు ఐడి కార్డులతోనే ఓటర్ల వద్దకు వస్తారని, ఎలాంటి ఓటు పిలుపులు అడగరని స్పష్టం చేశారు. ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రజలు సత్వరమే వినియోగించుకోవాలని, అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్వోలతో సహకరించాలని సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రభావకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, ప్లానింగ్ కార్యదర్శి అనంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

## నిర్వహించునున్న బీసీ సంక్షమ శాఖ మంత్రి సవితమ్మ

## జయంతి వేడుకలకు సన్నాహక సమావేశం నిర్వహణ




**అనంతపురం సంక్షమం, జనవరి 04, (రిపబ్లిక్ న్యూస్):**
మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈనెల 11 న నిర్వహించాలని సమావేశం నిర్వహించారు. ఆదివారం నగరంలోని స్థానిక ఎన్జీవో హోంలో వడ్డెర సంఘాల నాయకులు సమావేశమై చర్చించారు. ఈ సమావేశానికి వడ్డెర సంఘాల నాయకులు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవర్ల మురళి, వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వెంకటేశులు,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీదేవి, శ్రీనివాసులు,టిడిపి హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పరిగి హనుమయ్య, వడ్డెర రాష్ట్ర సీనియర్ నాయకులు మల్లెల జయరాం, వడ్డెర రాష్ట్ర సీనియర్ నాయకులు వడ్డే గోపాలకృష్ణ,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ,వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు సిమెంట్ పోలన్న, సి.ఎడ్ రామకృష్ణ, బత్తుల సంజీవ రాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వల్లపు రాజు తదితరులు హాజరయ్యారు.

**జాతి ముద్దుబిడ్డలు కలిసి విజయవంతం చేయాలి**
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు బీసీ సంక్షమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలియజేశారు. ఈ జయంతి వేడుకలు అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్ హాల్లో ఈనెల 11 న వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వడ్డెర నాయకులు, కుల బాంధవులు, వడ్డెర జాతి ముద్దుబిడ్డలు అందరూ కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గంగాధర్ వడ్డే ఎల్లప్ప, వడ్డే గంగన్న, ఆత్మకూర్ వడ్డే సరళ, యాలేరు నాగేంద్ర, వడ్డే గోవిందరాజులు, సంజీవపురం రామాంజనేయులు, టీచర్ రామాంజనేయులు, మంజుల నారాయణ, బుక్కపట్నం తిరుపాల్, వెంకటాపురం నాగరాజు, వడ్డే ఆనంద్, కుంచపు ఆది, కొండపల్లి జయరాం, పీట్ల రవీంద్ర, రమణ, క్రిష్ట, వెంకటరాముడు, లక్ష్మన్న సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేందుకు సీఎం చంద్రబాబు కృషి

## కూటమి ప్రభుత్వం సుపరిపాలనతో అభివృద్ధి బాటలో రాష్ట్రం : గౌరు చరిత రెడ్డి





**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 4)**
పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుందని, ఆర్థిక పరిస్థితులు కఠినంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు.
గత ఐదేళ్ల జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని గౌరు చరిత రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ తీవ్ర ఆర్థిక సంక్షభానికి గురైందని, విద్యుత్ అనేది రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవన విధానానికి సంబంధించిన కీలక మౌలిక రంగమని అన్నారు. అలాంటి రంగాన్ని అవివేకపు నిర్ణయాలతో అప్పుల పాలు చేశారని ఆరోపించారు.
2019లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలో నుంచి దిగిపోయే సమయంలో రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా అప్పగించారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజు విద్యుత్ ఛార్జీలు పూర్తిగా తగ్గిస్తానని హామీ ఇచ్చి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సుమారు రూ.30 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని అన్నారు.
కమిషన్ల కోసం విద్యుత్ కొనుగోలు చేసి, రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ఆదాయ వనరుగా మార్చి రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని తీవ్ర విమర్శలు చేశారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ ఓర్వకల్లు మండల అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, మండల కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయానికి పుష్ప దీపాలు విరాళం

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 04 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని గడపాలపల్లి ఎస్సీ కాలనీ లోని శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయానికి పొదలపల్లికి చెందిన వసంతపల్లి ముత్తప్ప మరియు వారి సోదరులు పుష్ప దీపాలు విరాళముగా అందజేశారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ తోటగిరి బాబు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శివకుమార్ స్వామి, హరిబాబు,గడ్డంవారిపల్లి గ్రామస్తులు, భక్తాదులు,తదితరులు పాల్గొన్నారు



# బోయకొండ గంగమ్మ సేవలో ఎంపీ,ఎమ్మెల్యేలు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 04 రిపబ్లిక్ న్యూస్**
శక్తి క్షత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మనారాయణ, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ లు సందర్శించారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి వారి కుటుంబ సభ్యులను సాధనంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శనం గావించారు అనంతరం మండపంలో వేద ఆశీర్వాదం కుంకుమార్చన వంటి కార్యక్రమాలు చేయించారు గంగమ్మను దర్శించుకోవడం సంతృప్తి దాయకంగా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజనర్సింహ, గీర్వాణి చంద్రప్రకాష్, బోయకొండ సుబ్బు ,పాలెం రెడ్డి, శివప్ప ,రామకృష్ణ ఆలయ అధికార సిబ్బంది ,తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# టి.జి. వెంకటేష్ చేతుల మీదుగా డా. అరుణ్ కుందవరంకు హానరరీ డాక్టరేట్ అవార్డు

## కర్నూలులో ఘనంగా అవార్డు ప్రదానోత్సవం

## - 18 సీజనల్ వ్యాధుల నివారణకు ఉచిత హెూమియో మందుల పంపిణీ







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 4)**
కౌన్సిల్ ఆఫ్ ఆల్టర్నేటివ్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్స్, ఢిల్లీ వారి ద్వారా హానరరీ డాక్టరేట్ ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ అవార్డు పొందిన డాక్టర్ అరుణ్ కుందవరంఅబశ్రీశ్రీను మాజీ పార్లమెంట్ సభ్యులు టి.జి. వెంకటేష్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం కర్నూలు కలెక్టర్ కార్యాలయం పరిధిలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించబడింది.
గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి.జి. వెంకటేష్ హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా గుంటూరుకు చెందిన సీఎన్సిటి యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ.జె.సి. శోభన్ బాబు, జిల్లా ఎస్సీఉఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సురేందర్, ఎస్టీబీసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునీత రోజ్, లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ జి.బి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.
కార్యక్రమాన్ని టి.జి. వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవార్డు గ్రహీత డాక్టర్ అరుణ్ కుందవరం చాలా కాలంగా తనకు పరిచయమైన వ్యక్తి అని తెలిపారు. తన తల్లి అనారోగ్యంతో ఉన్న సమయంలో డాక్టర్ అరుణ్ అందించిన వైద్య సేవలను గుర్తు చేసుకుంటూ, సంపాదన కన్నా సేవా గుణాన్ని ముఖ్యంగా భావించే వ్యక్తి అని ప్రశంసించారు. నిస్వార్థంగా, ఫలితం ఆశించకుండా చేసే సేవే నిజమైన సేవ అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగించాలని పిలుపునిచ్చారు. పొరుగు వారికి సహాయం చేసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.
డాక్టర్ అరుణ్ కుందవరం మాట్లాడుతూ, అల్లోపతి, ఆయుర్వేదం, హెూమియోపతి వంటి వైద్య విధానాలపై సరైన అవగాహన అవసరమని తెలిపారు. అవసరాన్ని బట్టి వైద్యం తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అల్లోపతి కీలకమని, హెూమియోపతిలో ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా చికిత్స సాధ్యమవుతుందని వివరించారు. ఇంటిగ్రేటెడ్ మెడిసిన్‌పై చేసిన పరిశోధనలకుగాను ఈ అవార్డు లభించిందని, ఢిల్లీలో అవార్డు పొందినా, స్వగ్రామ ప్రజల మధ్య, కుటుంబ సభ్యుల సమక్షంలో, ముఖ్యంగా టి.జి. వెంకటేష్ చేతుల మీదుగా స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. టి.జి. వెంకటేష్ తనకు రోల్ మోడల్ అని, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
డాక్టర్ శోభన్ బాబు మాట్లాడుతూ, డాక్టర్ అరుణ్ పేదలకు ఉచితంగా హెూమియో మందులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఎస్టీబీసీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత రోజ్, డాక్టర్ అరుణ్ పొందిన జాతీయ, అంతర్జాతీయ అవార్డులు మరియు ఆయన రచించిన పుస్తకాల గురించి సభకు పరిచయం చేశారు.
లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ సెక్రటరీ నీలిమ మాట్లాడుతూ, డాక్టర్ అరుణ్‌కు పేదల పట్ల అపారమైన ప్రేమ, జాలి ఉందని పేర్కొన్నారు. గతంలో పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, హెచ్ఐవి బాధిత పిల్లలు, వృద్ధులు, అనాధలకు ఉచితంగా హెూమియో మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.
లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ జి.బి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా డాక్టర్ అరుణ్‌తో కలిసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

రిపబ్లిక్



# శ్రీ నీలకంటేశ్వర స్వామి రథోత్సవం ను విజయవంతం చేద్దాం

## -- ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, జనవరి, 4,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని తేరు బజార్ సమీపంలో ఉన్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి దర్శించి, ఎమ్మిగనూరు జాతర సందర్భంగా నిర్వహించిన కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి నూతన వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జాతరను భక్తులకు సౌకర్యవంతంగా, శాంతి యుతంగా మరియు ఘనంగా నిర్వహించేందుకు భద్రతా ఏర్పాట్లు, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాలు తదితర అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడనీయం

**గత ప్రభుత్వ తప్పు విధానాల వల్లే ఇబ్బందులు ఉ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి మంత్రి టీజీ భరత్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 4)** విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. కర్నూలు నగరంలోని తనీష్ ఫంక్షన్ హాలులో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు కొరకంచి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నగర కమిటీ ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులను అభినందించిన మంత్రి, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా సాగుతోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. అప్పట్లో తీసుకున్న తప్పుడు నిర్ణయాల ఫలితంగా నేటి ప్రభుత్వం సమస్యలు ఎదుర్కొంటోందన్నారు.

2019ఉ2024 మధ్య కాలానికి సంబంధించి రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీల వసూలుపై ఏపీఈఆర్సీ ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం ప్రస్తావిస్తూ, ఆ భారం ప్రజలపై పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు.

### రాజకీయాలపై స్పష్టీకరణ

తాను మంత్రిగా ఇతర నియోజకవర్గాల్లో రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం లేదని, తన దృష్టి అంతా కర్నూలు అభివృద్ధిపైనే ఉందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. కావాలని తనను టార్గెట్ చేయవద్దని సూచించారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, తన నియోజకవర్గంలో వచ్చి రాజకీయాలు చేయడం సరికాదన్నారు. తాను రాజకీయాలు చేయాలని నిర్ణయిస్తే వారికే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. పార్టీ అధిష్టానానికి తన సామర్థ్యం తెలుసని, తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నంతకాలం తాను మంత్రిగానే కొనసాగుతానని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, హజ్ కమిటీ సభ్యుడు సూరి మన్సూర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు ఆకేపోగు ప్రభాకర్, కార్పొరేటర్లు పరమేష్, కైపా పద్మలత రెడ్డి, తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షుడు అబ్బాస్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు, బూత్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణకు మారుపేరుగా మాచాని సోమప్ప హై స్కూల్

**--ఏపిలో అత్యధిక విద్యార్థినిల నమోదుతో అగ్రస్థానంలో నిలిచిన మాచాని సోమప్ప హై స్కూల్**

**--ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సమిష్టి కృషి ఫలితమే**

**--ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అభినందనీయం**

**--ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కృష్ణమూర్తి ఎం.ఎ.ఎం.ఈడి,**






**ఎమ్మిగనూరు,జనవరి, 4, (రిపబ్లిక్ న్యూస్):** క్రమశిక్షణకు మారుపేరుగా మాచాని సోమప్ప జిల్లా హై స్కూల్ నిలిచి అత్యధిక విద్యార్థినిల నమోదుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే అగ్రస్థానంలో నిలవడం ఎమ్మెల్యే డా బివి నాగేశ్వర్ రెడ్డి సహాయ, సహకారంతోను, మా ఉపాధ్యాయులు సమిష్టి కృషి ఫలితమే ఈ చక్కటి ఫలితం అని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కృష్ణమూర్తి(ఎం.ఎ, ఎం. ఈడి,) హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె కృష్ణమూర్తి(ఎం.ఎ,ఎం.ఈడి ) మీడియా తో మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని స్టూడెంట్ ఎన్రోల్మెంట్ స్ట్రెన్త్ లో ప్రస్తుతము అగ్రస్థానంలో ఎమ్మిగనూరు మాచాని సోమప్ప జిల్లా పరిషత్ ఉన్నత బాలికలు పాఠశాల నిలిచి, ఆంధ్రప్రదేశ్ లోనే ఉపాధ్యాయుల స్టాఫ్ మెంబర్స్ 106 టీచర్లు అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి ఫలితాలు లో గత మూడు సంవత్సర నుండి ఆదోని డివిజన్ లోనే వరుసగా మూడు సంవత్సరములు అగ్రస్థానంలో నిలిచిందని, గత రెండు సంవత్సరముల నుండి క్రీడా ప్రతిభా అవార్డుతో మొదటి స్థానం 10 సంపాదించిందని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు గర్ల్స్ మాచాని సోమప్ప జిల్లా పరిషత్ హై స్కూల్ అంటే క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి, జిల్లాలోనే మొదటి స్థానం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే అగ్రస్థానంలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుతము పాఠశాలలో ఈ సంవత్సరము 3600 మంది బాలికలు చదువుతున్నారని, ప్రస్తుతము ఈ సంవత్సరము 600 మంది బాలికలు పదో తరగతి పరీక్ష రాస్తున్నారని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరుగా మాచాని సోమప్ప గర్ల్స్ హై స్కూల్జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలఉంది అంటే అది వలనే సాధ్యం అయిందన్నారు. పరిషత్ కేవలం ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ జయ రెడ్డి సహాయ, సహకారంతోను, ఈ పాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయుల సమిష్టి . కృషి, కష్టపడి పని చేయడం స్కూల్ పిల్లల్ని తమ సొంత బిడ్డల వలె చూచుకుంటారని, గత సంవత్సరము 10వ తరగతి గణితంలో నూటికి నూరు మార్కులు తెచ్చుకున్న వారు 15 మంది బాలికలు కాగా, సైన్స్ లో నూటికి నూరు మార్కులు తెచ్చుకున్నారని, ఈ అభివృద్ధి అంతా మా ఉపాధ్యాయుల కృషి పట్టుదల సహాయ సహకారములు వల్లనే జరిగినదని తెలిపారు. భవిష్యత్తులో కూడా 90% పదవ తరగతి ఫలితాలు మంది బాలికలు తేవాలని ధృవనిశ్చయముతో పనిచేస్తున్నారన్నారు. గత సంవత్సరం 500 మార్కులు పైగా తెచ్చుకున్నవారు 53 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.మా ఉన్నత పాఠశాల కార్పొరేట్ స్థాయిలో పిల్లలకు విద్యను అందిస్తున్న మా ఉపాధ్యాయులందరకు ప్రత్యేక అభి వందనములు తెలుపుకొనుచున్నానని తెలిపారు

# ప్రజా నాయకుడు.. అనంత వెంకటరెడ్డి



**‘అనంత’ రాజకీయ చిత్రపటంలో ప్రత్యేక స్థానం**

**జిల్లాకు కృష్ణా జలాలు రప్పించడంలో రాజీలేని పోరాటం**

**అనంత వెంకట రెడ్డి సేవలకు వైఎస్ఆర్ ప్రత్యేక గుర్తింపు**

**సీఎం కాగానే హంద్రీనీవాకు ‘అనంత వెంకట రెడ్డి‘ పేరు**

**నేడు అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి**









**అనంతపురం ప్రతినిధి, జనవరి 04,(రిపబ్లిక్ న్యూస్):** అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలు, ప్రాంత ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు అనంత వెంకట రెడ్డి. రాజకీయ జీవితం ప్రారంభించినప్పటి నుంచి అనంతపురం జిల్లా రాజకీయ చిత్రపటంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని నేటి తరం రాజకీయ నేతలకు ఆదర్శవంతులుగా నిలిచారు. సోమవారం ఆయన 26వ వర్ధంతి. ఈ సందర్భంగా అనంతపురం సర్వజనాసుపత్రి ఎదురుగా ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద ఉదయం 9.00 గంటలకు ఆయన తనయుడు, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితో పాటు వైసీపీ శ్రేణులు, అభిమానులు నివాళు లర్పించనున్నారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం మండలంలోని రోటరీపురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు. అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు ఎంపీగా అనంత వెంకటరెడ్డి విజయం సాధించారు. ఒకసారి ఎమ్మెల్సీగా పని చేశారు. నిత్యం కరవు కోరల్లో చిక్కుకునే అనంతపురం జిల్లాలో కొన్ని ప్రాంతాలు ఎడారిగా మారుతున్న పరిస్థితుల్లో సమస్యను ఢిల్లీ పెద్దలకు తీసుకెళ్లిన ఘనత అనంత వెంకటరెడ్డిది. దీనికి స్పందించిన కేంద్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాలకు డీపీఏపీ (డ్రాట్ ప్రోన్ ఏరియా ప్రోగ్రాం), డీడీపీ (డిజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) పథకాలను మంజూరు చేసింది. 1995 నుంచి శ్రీకాకుళం, ప్రకాశం, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లో డీపీఏపీ కింద వాటర్ షెడ్ పథకాలు జరుగుతుండగా.. అనంతపురం జిల్లాలో మాత్రం ఎడారి నివారణ పథకం అమలైంది. ఈ పథకం తేవడంలో అప్పుడు ఎంపీగా ఉన్న అనంత వెంకటరెడ్డి కృషి ఎనలేనిది. దేశంలో జెసల్మేర్‌లో పరిస్థితులను పాత్రికేయులతో కలిసి వెళ్లి అధ్యయనం చేయడంలోనూ అనంత వెంకట రెడ్డి కీలకంగా వ్యవహరించారు. అదేవిధంగా కరవు ప్రాంతమైన రాయలసీమకు.. అందులోనూ అనంతపురం జిల్లాకు కృష్ణా జలాల సాధన కోసం అనంత వెంకటరెడ్డి తీవ్రంగా కృషి చేశారు. శాశ్వత ప్రాతిపదికన కృష్ణా జలాలు వస్తే ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని పోరాటం చేశారు. ఆ ఫలితమే ఇప్పుడు సుమారు 35 నుంచి 40 టీఎంసీల వరకు కృష్ణా జలాలు జిల్లాకు వస్తున్నాయి. అప్పట్లో అనంత వెంకటరెడ్డి చేసిన కృషికి గుర్తింపుగానే మొదటిసారి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి రాగానే హంద్రీనీవా సుజల ప్రవంతి పథకానికి ‘అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల ప్రవంతి’ పథకంగా నామకరణం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంత వెంకటరెడ్డి రాజకీయ వారసత్వాన్ని ఆయన తనయుడు అనంత వెంకటరామిరెడ్డి కొనసాగిస్తున్నారు. అనంతపురం ఎంపీగా నాలుగు సార్లు, అనంతపురం అసెంబ్లీ ఎమ్మెల్యేగా ఒకసారి గెలిచిన అనంత వెంకటరామిరెడ్డి జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో కృషి చేశారు.

# ఘనంగా రామకృష్ణారెడ్డి వర్ధంతి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ   నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు

## కామ్రేడ్ రామకృష్ణారెడ్డి గుర్తుగా   బ్రాహ్మణపల్లిలో గుడిసెలు నిలబెట్టుకోవాలి

## పరిటాల రవికి వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు   పెనుగొండ ప్రాంతంలో వేల ఎకరాలు భూ పంపిణీ







**అనంతపురం ప్రతినిధి, జనవరి 04, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలో పరిటాల రవి కి వ్యతిరేకంగా భూ పోరాటాలు చేసి వేల ఎకరాలను పేద, బడుగు, బలహీన వర్గాలకు పంచారని గుర్తు చేశారు. అనంతపురం నగరం నడిబొడ్డున ఉన్న మిస్సమ్మ బంగ్లా స్థలాలను పేద ప్రజలకు పరచడాన్ని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే బి నారాయణ రెడ్డి తమ్ముడు గురునాథ రెడ్డి జీర్ణించుకోలేకనే రామకృష్ణారెడ్డిని హత్య చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ పోరాటాలలో అసువులు బాసిన అమరవీరులకు రాజీవ్ కాలనీ పంచాయతీలోనున్న టీచర్ రామయ్య కాలనీలో కామ్రేడ్ రామకృష్ణారెడ్డి 13 వ వర్ధంతి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి 8వ వర్ధంతిలను ఆదివారం ఉదయం 10 గంటలకు
ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి కుటుంబ సభ్యులు భీమిరెడ్డి సుహాసిని, భీమిరెడ్డి నందకిషోర్ లు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కామ్రేడ్ రామకృష్ణారెడ్డి స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జోహార్ అమరవీరులకు జోహార్ జోహార్, మీరెత్తిన ఎర్రజెండా మేము పడతాం చేతినిండా, భూ కబ్జాదారులకు వ్యతిరేకంగా పోరాడుదాం పోరాడుదాం అంటూ విప్లవ జోహార్లు అర్పించారు. వర్ధంతి సభ ప్రారంభం ముందుగా అరుణోదయ కళాకారులతో ఆలపించిన అరుణ అరుణ బాటలో అరుణ బౌట నీడలో అనే పాటతో సభను ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా భూమిరెడ్డి సుహాసిని,భూమిరెడ్డి నందకిశోర్, ఇండ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకు కుట్ర

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాన్ని వ్యతిరేకించాలని పేర్కొన్నారు. బిజెపి ఉద్యమాలని అణిచివేచి, విప్లవకారులను, కమ్యూనిస్టులను ఈ దేశంలో లేకుండా చేయాలనే దురుద్దేశంతోనే వ్యవహరిస్తోందని సూచించారు. ప్రజల తరపున పోరాడే శక్తులను అణచి వేయించాలని చూస్తోందని, ఆ విధానంతోనే ఇవాళ దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా ప్రపంచంలో ఎక్కడ యుద్ధాలు జరిగినా అక్కడ అమెరికా పాత్ర ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
చిన్న దేశాలను కబళించి స్వాధీన పరచుకోవడం కోసం ఆ దేశ ప్రధానినే సంకెళ్లు వేశారన్నారు. అయితే తమ ఆయుధాలను అమ్ముకోవడం కోసం యుద్ధాలను సృష్టించారనీ అందుకోసమే వెనిజులపై విరుచుకు పడ్డారని మండిపడ్డారు. ప్రధానమైన ఆయుధాల వ్యాపారం కోసమే వెనిజులపై దాడి చేయడం జరిగిందన్నారు. వెనిజులా దేశాన్ని ఆక్రమించిన అమెరికా ఇక భారతదేశ పై దాడి చేయరని, నరేంద్ర మోడీని అరెస్టు చేసి తీసుకువెళ్లరని గ్యారెంటీ లేదన్నారు. అమెరికా సంపన్న దేశాలకు దాసోహమై భారతదేశ ప్రజలను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి వీటిని ప్రశ్నించే విప్లవకారులను, కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. తిరుగుబాటు దారులు మనదేశంలో ఉంటే మనపై తిరుగుబాటు చేస్తారనే దురుద్దేశంతోనే బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలను, కోటీశ్వరులను, భూస్వాములను కాపాడుకునేందుకోసం తిరుగుబాటు చేసే వారందరిని రాజకీయాలని తుడిచి పెట్టాలని కంకణం కట్టుకుని కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. వాళ్లకు అనుగుణంగా ఉన్నటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదే పద్ధతి అని అనుసరిస్తున్నారని దుయ్యబట్టారు. మీరు పేద ప్రజల కోసం నిలబడి, పేద ప్రజల ఆస్తులను కాపాడే విధానంలో ఘోరంగా విఫలమై ప్రజలను అణిచివేస్తున్నారన్నారు. అందుకనే మనము మరింత శక్తివంతంగా ప్రజల తరఫున నిలబడి పోరాటాలు చేయాల్సినటువంటి కర్తవ్యం మనపై ఉందన్నారు.

### పేదల గుడిసెలను అర్ధరాత్రి పోలీసు బలగాలతో కూల్చిత

2024 అక్టోబర్ లో బ్రాహ్మణపల్లిలో వేలాదిమంది పేద ప్రజలు భూములను ఆక్రమించుకుంటే .... పేదవారికి గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు పేద ప్రజలకు ఇస్తామని చెప్పి ఎన్నికల్లో వాగ్దానాలు చేసిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పేద ప్రజల గుడిసెలను అర్ధరాత్రిలో పోలీసు బలగాలతో కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను కూడా ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని, పోరాడే వాళ్లను అణిచివేయాలి, తరిమి కొట్టాలనే దురుద్దేశం, లక్ష్యంతోనే
ఈ ప్రభుత్వం నడుస్తుందన్నారు.

### మంత్రి చెప్పకుండానే పోలీసులు దాడి చేస్తారా

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించకపోగా.... ఆయన నియోజకవర్గంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను ఇవ్వనటువంటి నువ్వు ఎందుకని ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నావని ప్రశ్నించారు. మంత్రి చెప్పకుండానే పోలీసు బలగాలు అన్ని వాహనాలలో అక్కడకు వస్తాయా అని,
అదును చూసుకొని పేద ప్రజల వేసుకున్న గుడిసెలపై దాడి చేశారని వాటిని వదిలిపెట్టి ప్రసక్తి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గౌరవ హైకోర్టు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డరు మేరకు .... వారు తెచ్చుకున్నవన్నీ అక్రమ పట్టాలని, వాటిని వెంటనే రద్దు చేయాలని గౌరవ హైకోర్టు కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని ఆశాభావం వ్యక్తపరిచారు. కాబట్టి ఆ భూముల్లోకి మనం వెళ్లి పోరాటం చేయాలని, రామకృష్ణారెడ్డి గుర్తుగా ఆ కాలనీకి కామ్రేడ్ రామకృష్ణారెడ్డి పేరు నామకరణం చేయాలని, ఆ భూములను నిలబెట్టుకోవాలని వాటి కోసం మనమంతా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.

### భూములను పేద ప్రజలకు ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు

పోలీసు బలగాలను, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను నిగ్గదీయాల్సినటువంటి కర్తవ్యం మనపై ఉందని సూచించారు. 2017 లోనే బ్రాహ్మణపల్లి సోత్రయం భూములలో అక్రమ దారులను, ఎంక్రోచ్మెంట్ దారులను విచారణ జరిపి వారి భూములను స్వాధీనం చేసుకొని ప్రజలకు ఇవ్వాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని పేర్కొన్నారు. అందరూ కోటీశ్వరులు ఉండడం వల్ల ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రియల్ ఎస్టేట్ చేసేటువంటి అందరూ ధనవంతులేనని కాబట్టి వారి జోలికి పోలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం విచారణ జరిపి బ్రాహ్మణపల్లి భూములను స్వాధీనం చేసుకునే పేద ప్రజలకు పంచకుండా చట్టాన్ని నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు స్పందించలేదని భూముల్లోకి వెళితే... పేద ప్రజల పక్షన నిలవాల్సిన ప్రభుత్వమే.. భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పక్షన ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు పేద ప్రజలు హక్కులను రక్షించాల్సింది పోయి భూస్వాములకు పెత్తందారులకే వత్తాసు పలుకుతుందని తెలిపారు. పేద ప్రజలను అనచడానికి ప్రభుత్వం ముందుకొచ్చిందని ఆగ్రహించారు.

### 1917లోనే అమ్మడానికి వీలు లేకుండా హైకోర్టు ఉత్తర్వులు

1996లోనే రామకృష్ణారెడ్డి నాయకత్వంలో బ్రాహ్మణపల్లి రెండు వేల ఎకరాల సోత్రియం భూములు పేద ప్రజలకు పంచాలని తీవ్ర ఆందోళనలు జరిగాయన్నారు. ఆ సందర్భంలో ప్రభుత్వం స్పందించి వెయ్యి ఎకరాల మిగులు భూమి ఉందని రెవెన్యూ అధికారులు తేల్చారన్నారు. ఆ ఉద్యమ ఫలితంగా ఆ వెయ్యి ఎకరాల మిగులు భూములు బయటపడడానికి రథసారధి రామకృష్ణారెడ్డి అని అన్నారు.ఆ వెయ్యి ఎకరాల భూములు ఏమయ్యాయని ప్రశ్నించారు.పేద ప్రజలకు చెందకుండా ... రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని, వెంచర్లు వేసుకుని, తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆ భూములను అనుభవిస్తున్నారన్నారు. కాబట్టి 1917 నుంచి ఆ భూములను కొనడానికి కానీ అమ్మడానికి గాని వీలు లేకుండా గౌరవ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వులు మేరకు ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకొని, చుట్టుపక్కల గ్రామాల పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు.

### పరిటాల రవికి వ్యతిరేకంగా రాంబాబు పోరాటాలు

గతంలో రామకృష్ణారెడ్డి ప్రారంభించిన బ్రాహ్మణపల్లి సోత్రీయం భూముల సమస్యను పరిష్కారం చేసే బాధ్యత మనపై ఉందన్నారు. కార్యకర్తలంతా ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేసేంతవరకు పోరాడాలన్నారు. రెండు వేల ఎకరాల సోత్రియం భూములు ఎవరి పాలయ్యాయని, ఆ రోజే కలవరకుంట రాజన్నని భూముల నుంచి తన్ని వెళ్ళగొట్టినటువంటి చరిత్ర రామకృష్ణారెడ్డి నాయకత్వానికే
దక్కిందన్నారు. ఈ జిల్లాలో దోపిడీ దుర్మార్గాలను కొనసాగిస్తూ... ఒక నియంత పాలన పరిటాల రవి ప్రాంతానికి వెళ్లేటువంటి పథకాన్ని పార్టీ రచించింది కాబట్టే... రాంబాబు, రామకృష్ణారెడ్డి, నేను(ఇండ్ల ప్రభాకర్ రెడ్డి) అక్కడికి వెళ్లి పోరాటాలను చేపట్టామన్నారు. పరిటాల రవి దోపిడీ దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టామని గుర్తు చేశారు. పరిటాల రవికి వ్యతిరేకంగా ఒక ఛాలెంజ్ గా రాంబాబు నిలబడి విప్లవోద్యమంలో అనేక పోరాటాలను చేపట్టి పేద ప్రజల పక్షన నిలబడ్డాడు అన్నారు. రాంబాబు ప్రకటన అంటేనే పరిటాల రవి కి రాత్రుళ్ళు నిద్ర పట్టేవి కావని తెలియజేశారు. ఏ వ్యక్తులకు భయపడని పరిటాల రవి కేవలం ఒక రాంబాబుకు మాత్రమే భయపడేవాడని తెలిపారు. ఒక శక్తివంతమైన విప్లవకారులకు భూస్వాములు, ముఠా నాయకులు, కోటీశ్వరులు, దుర్మార్గులు, దౌర్జన్యపరులు వీళ్ళందరూ కూడా బైండోవర్ కావాల్సిందేనని, విప్లవోద్యమానికి సరెండర్ కావాల్సిందేనన్నారు. రెండు వేల ఎకరాల సోత్రం భూములను పేద ప్రజలకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఘనత కామ్రేడ్ రాంబాబుకు తక్కిందని గుర్తు చేశారు.
కాబట్టి ఆ భూ పోరాటాలలో విజయం సాధించాం కాబట్టే ఇప్పుడు బ్రాహ్మణపల్లి సోత్రం భూములను పేద ప్రజలకు దక్కాలనే ఉద్దేశంతో పోరాటాలకు సిద్ధమవ్వాలని పేర్కొన్నారు.

### కలెక్టర్ ఆదేశాలను అమలు చేస్తారా.. తొక్కి పెడతారా

రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించడం వల్లే జిల్లా కలెక్టర్ స్పందించారన్నారు. అందుకే జిల్లా కలెక్టర్ ఆనంద్ బ్రాహ్మణపల్లి సోత్రం భూములపై సమగ్ర విచారణ జరపాలని రెవెన్యూ అధికారులను కోరారన్నారు.
కాబట్టి రేపు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేస్తారా లేక మంత్రులు చేరి వాటిని తొక్కి పెడతారా అన్నది ప్రశ్నర్థకమేనన్నారు. కాబట్టి పేద ప్రజలకు అండగా నిలబడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలను సమీకరిద్దామన్నారు. ఆ రకంగా రామకృష్ణారెడ్డి చేసిన పోరాటాన్ని ముగింపు దశకు తీసుకువచ్చేందుకు చేపడతామన్నారు.

### గిరిజనుల భూమి కోసం గ్రామ సభల అనుమతి ముఖ్యం

ఈ దేశంలో 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామని నరేంద్ర మోడీ, అమిత్ షా నడుంబిగించారని తెలిపారు. 40 రోజుల క్రితం కామ్రేడ్ హిడ్మాను విజయవాడలో పట్టుకుని మారేడుమిల్లి అడవుల్లో కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని వణికించి అగ్రస్థానంలో నిలిచారని, మీడియాలో వచ్చిందని, పత్రికలు రాస్తున్నారన్నారు. హిడ్మా కుటుంబం కోసం దోపిడీ చేయలేదన్నారు. అందుకే హిడ్మాని హత్య చేయించడం కోసం కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సహకరించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని అర్బన్ నర్సలైట్లంటూ ముద్ర వేసి, కేసులు బనాయించి, లోపల వేయాలనే దురుద్దేశంతో ప్లాను, ఎత్తుగడలను వేస్తుందన్నారు. గతంలో విప్లవ పార్టీలో పని చేసిన ఇన్నయ్య ప్రస్తుతం అనాధ ఆశ్రమాన్ని నడిపిస్తున్న వ్యక్తిని తీసుకుపోయి జైల్లో వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఈ దేశంలో ఉన్న పౌరుల అందరికీ మాట్లాడే హక్కులను రూపొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని కూడా ఇవాళ లేకుండా చేయాలని, రాజ్యాంగంలో ఉన్న చట్టాలను మార్పు చేయాలని, మనుధర్మ శాస్త్రము ఉండాలని అంటే అన్ని వర్గాల ప్రజలందరూ వారికి బానిసలుగా ఉండాలని చూస్తోందన్నారు. అందుకే సావిత్రిబా పూలే దళితులకు విద్యను నేర్పడానికి కంకణం కట్టుకుందన్నారు.

### అమరవీరులకు నివాళులర్పిస్తే దళితులపై దాడులు

కోరేగావ్ యుద్ధంలో పాల్గొన్నటువంటి 500 మంది అమరులకు నివాళులర్పించడానికి దళితులకి స్థూపం కట్టారక్కడ దాన్ని సందర్శించడానికి వెళితే ఈ బిజెపి ప్రభుత్వం దాడులు చేస్తుందని మండిపడ్డారు. దళితులు త్యాగం చేశారు కాబట్టి స్థూపం కట్టించుకుంటే దానికి జనవరి 1న ఆ స్థూపానికి పూల మాలలు వేసి నివాళులర్పించేందుకు వెళ్లిన దళితులపై దాడులు చేస్తున్నారన్నారు.దళితులు, మైనార్టీలు, బహుజనల పట్ల ఈ యొక్క ప్రభుత్వం ప్రధానంగా గిరిజనులను అడవి నుంచి వెళ్లగొట్టాలని దుర్మార్గమైనటువంటి ఆలోచనలో ఉంది కాబట్టి దీనికి రాజ్యాంగంలో అంబేద్కర్ అనేక హక్కులను కల్పించారని, గిరిజనుల ప్రాంతంలో భూములను తీసుకోవాలంటే, గిరిజన గ్రామాల్లో ఉన్నటువంటి గ్రామ సభల అనుమతి తీసుకోవాలని చట్టంలో రాసి పెట్టాడన్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని లేకుండా చేయాలని చూస్తోంది, పెద్ద ఎత్తున మనం రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి, దళితులపై దాడులు జరిగితే మనమందరం ఐక్యమత్యంతో పోరాటాలు చేయాలన్నారు.

### దళితులపై బీజేపీ నాయకులు దాడులు

తాడిమర్రి మండలంలో క్రిస్మస్ రోజున దళితులపై బీజేపీ నాయకులు దాడులు చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో కేసులు కట్టకపోవడం హాస్యాస్పదమన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కమిటీ డీఎస్పీ తో మాట్లాడిన తర్వాతనే కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ, కోశాధికారి రాయుడు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు ఎర్రి స్వామి, పట్టణ పేదల సంఘం అధ్యక్షుడు వీరనారాయణ, పట్టణ పేదల సంఘం కార్యదర్శి భాష, పట్టణ పేదల సంఘం సహాయ కార్యదర్శి ఫక్రుద్దీన్, పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యులు కటారు రాజు, టోపీ నాగరాజు, మున్నా, కుళ్ళాయమ్మ, లక్ష్మదేవి, శింగనమల రైతు కూలీ సంఘం రామాంజ నేయులు, గుంతకల్ రైతు కూలి సంఘం రామాంజనేయులు, ఓపిడిఆర్ జిల్లా సహాయ కార్యదర్శి జి.సి ప్రకాష్,పామిడి కుళ్ళాయప్ప, శర్మాస్ గార్లదిన్నె, పామిడి వెంకటేశులు, ఓబులేసు, తిరులపాల్, గుత్తి ధనుంజయ, మహమ్మద్ భాష, అరుణోదయ కళాకారులు నాగభూషణం, లక్ష్మ, గంగాధర్ , రామ లక్ష్మమ్మ, శీన తదితరులు పాల్గొన్నారు.







# డ్వాక్రా గ్రూప్ మహిళలకు కీలక అలర్ట్...

## మీ డ్వాక్రా గ్రూపులో ఎవరైనా వాయిదాలు కట్టడం మానేశారా..

**రాయికల్ పట్టణం జనవరి 04( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలోని డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రభుత్వం ఒక ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసిందిముఖ్యంగా స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకుని నెలనెలా కట్టాల్సిన వాయిదాలను ఎగ్గొడుతున్న వారిపై ఇకనుంచి కఠిన చర్యలు తీసుకోనున్నారుఅప్పు తీసుకున్న వారు చెల్లించకపోతే.. ప్రభుత్వం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి బకాయిలను వసూలు చేయాలని నిర్ణయించింది ఇందుకోసం రెవెన్యూ రికవరీ అనే చట్టాన్ని అమలులోకి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఉత్తర్వులను జారీ చేసింది




**ఏమిటీ :రెవెన్యూ రికవరీ: చట్టం**
ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు ఈ చట్టాన్ని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగిస్తారుదీని ప్రకారం రుణం చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసే అధికారం అధికారులకు లభిస్తుంది ఇళ్లు భూములు వంటి స్థిరాస్తులతో పాటు ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని, వాటిని బహిరంగంగా వేలం వేస్తారు
ఆ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం తన బకాయి కింద జమ చేసుకుంటుంది. ఈ చట్టం అమలుతో బకాయిదారులపై ఒత్తిడి పెంచి, వసూళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ఒక్కరు కట్టకపోయినా అందరికీ చిక్కులె**
ఈ చట్టంలో అత్యంత కీలకమైన అంశం ఒకటుంది. రుణం తీసుకున్న సభ్యురాలి పేరు మీద ఎలాంటి ఆస్తులు లేకపోతే, ఆ అప్పును తీర్చే బాధ్యత గ్రూప్‌లోని మిగిలిన సభ్యులపై పడుతుంది. అంటే, ఒకరు చేసిన పొరపాటుకు సంఘంలోని అందరూ బాధ్యత వహించాల్సి వస్తుంది. అవసరమైతే ఇతర సభ్యుల ఆస్తులను కూడా జప్తు చేసేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో, సంఘంలోని మహిళలు పరస్పర సహకారంతో సకాలంలో రుణాలు చెల్లించేలా చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఇప్పటికే సెర్ప్, మెప్మా అధికారులు గ్రామాల్లో పర్యటించి బకాయిల చెల్లింపుపై అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ స్పందన ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరించనున్నట్లు డీఆర్డీఏ అధికారులు స్పష్టం చేశారు. లిజిల్లా కలెక్టర్ల నుంచి కూడా అనుమతులు రావడంతో, త్వరలోనే జప్తు ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది

# కుమ్మరపల్లిలో గుండెపోటుతో పంచాతీ గంగారెడ్డి మృతి



**రాయికల్ పట్టడం జనవరి 04( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరపల్లి లో పంచాతీ గంగారెడ్డి శనివారం సాయంత్రం పోలంపనులు చేస్తూ హఠాత్తుగా గుండెపోటు కూడా గురయ్యడు మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలున్నారు. 25 రోజుల క్రితం స్వగృహం కు వచ్చిన గంగారెడ్డి ఆదివారం రోజు బ్రతుకుతెరువుకై దుబాయ్ కి ప్రయాణం చేయవలసిన వ్యక్తి హఠాత్తుగా నిన్న సాయంత్రం గుండెపోటుతో మరణించాడు దీంతో కుమ్మరిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి బంధువుల రోదానాలతో శోకసముద్రంగా మారింది గంగారెడ్డికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు పిల్లలు కు ప్రభుత్వ సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# జగిత్యాల జిల్లాలో 23 కోట్ల శ్రీనిధి మహిళాసంఘులా బకాయిలు



**రాయికల్ పట్టణం జనవరి 04( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లో 60 వేల 623 మంది సభ్యులు ఉండగా శ్రీనిధి రుణాల కింద ఇప్పటి వరకు 475 కోట్లు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు అయితే కిస్థిలుగా వసూలు చేసిన వాసులు కావలసిన 101ని కొట్లలో 78కోట్లు మాత్రమే వాసులై 23 కోట్లు బకాయిలుగా మిగిలయి
మహిళల ఆర్థిక స్వలంబన లక్ష్యంగా రుణాలు అందించిన కొందరు కిస్తీలు సభ్యులు చెల్లించకపోవడంతో బకాయిలు పెరుగుతున్నాయని వారిపై రెవెన్యూ చట్టాన్ని వినియోగించాలని ప్రభుత్వాధికారులు అంటున్నారు

# రాయికల్ తహసిల్దార్ నాగార్జునను కలిసిన లైసెన్సుడ్ సర్వేయర్లు



**రాయికల్ పట్టణం జనవరి 04( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండల రెవెన్యూ కార్యాలయంలో ఎల్.ఎస్.ఎస్ 40 రోజుల అప్రెంటిషిప్ పూర్తయిన సందర్భంగా సర్వేయర్ నరేందర్ తో పాటు, లైసెన్స్ సర్వేయర్లు మండల తాసిల్దార్ నాగార్జునను కలవడం జరిగింది అందుకుగాను తహసిల్దార్ నాగార్జున భూభారతి రెవెన్యూ శాఖ సర్వే డిపార్ట్మెంట్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ లలో మీ యొక్క పాత్ర కీలకమని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో లైసెన్సుడు సర్వేయర్లు సూర్యం,శరత్,ప్రభాస్,ఋషికేష్ మణితేజ,రాశీసింగ్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్‌లో ఘనంగా శ్రీ గోదారంగనాథ స్వామివారి కళ్యాణోత్సవం

**రాయికల్ పట్టణం జనవరి 04( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం గుడికోట సమీపంలో పరమహంస పరివ్రాజకాచార్యులు జగదాచార్యులు స్వాచార్యులు త్రిదండి చిన్న





శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి శిష్యులు, శ్రీరామానుజ పాదదాసులు, వికాస తరంగిణి బాధ్యులు, టి.వై.ఎం. ఎస్.ఈ.యు రాష్ట్ర అధ్యక్షులు, ఆర్.యు.పి.పి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల సరిత స్వామి యాదవ్ నివాసంలో ధనుర్మాసం సందర్భంగా 19వ పాశురం రోజు శ్రీ గోదారంగనాథ స్వామివారి కళ్యాణోత్సవం, అలాగే సత్యనారాయణ స్వామివారి వ్రతమహొత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది ఈ వేడుకలు వేదపండితులు రాంగోపాల్ శర్మ పర్యవేక్షణలో వేదమంత్రోచ్చరణల మధ్య వైభవంగా కొనసాగాయి రామానుజ పాదదాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జీయర్ స్వామివారి మంగళాశాసనాలు, శ్రీ గోదారంగనాథ స్వామివారి మరియు సత్యనారాయణ స్వామివారి దివ్యానుగ్రహాలను పొంది తీర్థప్రసాదాలు, అన్నదానాలను స్వీకరించి పుణ్యఫలాలను అందుకున్నారు.

# సిరి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్.



**అందోల్ జనవరి 4 ( రిపబ్లిక్ న్యూస్)**అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 4వ వార్డ్ మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరించాడు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీనివాస్ , మాజీ వైస్ చైర్మన్ తుడం రాములు ,కాంగ్రెస్ నాయకులు ఎలాగోరి సత్యం, కుమ్మరి నర్సింలు, తుడుం అశోక్ , పుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్లో నారికేల గురుస్వామి ఇంట్లో పడిపూజ



**రాయికల్ వార్తాలోకం జనవరి04**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో ఉదయం 10 గంటలకు 18వ సారి నారికేల గురుస్వామి కటకం శ్రీనివాస్ స్వగృహంలో వైదిక మునుగోటి సత్యనారాయణ శర్మ సాయి సుధీర్ శర్మ వారి ఆధ్వర్యంలో గణపతి పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ




మహాకళిశాభిషేకం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో చెంగలి గంగాధర్. శ్రీరాముల సత్యనారాయణ. సింగని రమేష్. రాచకొండ వెంకటేష్. రాచకొండ సునీల్. కైరం సత్యం. ఇల్లందుల శ్రీనివాస్. మచ్చ శ్రీధర్. అనుపురం లింబాద్రిగౌడ్. రాములు. మచ్చ సుదర్శన్. రాజు. మరియు సీనియర్ స్వాములు స్వాములు కలాబృందం గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరిలో నేనున్నానంటూ. బిఆర్ఎస్ సినియర్ నాయకుడు పెండ గోపాల్.

**అందోల్ జనవరి 4 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల 5వ వార్డ్ కౌన్సిలర్ బరిలో నేనుంటా అని పెండ గోపాల్ అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమంలో తెలంగాణ ధూంధాం ఏర్పాటుచేసి మరెన్నో కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 లో మొదటిసారిగా అందోల్ జోగిపేట్ నగర పంచాయతీ ఎన్నికల లో అందోల్ జోగిపేట్ మున్సిపల్5వ వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ తరఫున చేస్తానని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆయనను గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే బాబు మోహన్ ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించాను . ఆ తర్వాత అందోల్ జోగిపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుండి ఇప్పటివరకు పార్టీలోనే కొనసాగుతున్నారు ప్రస్తుతం అందోల్ జోగిపేట్ మున్సిపల్ 5వ వార్డు ఇంచార్జిగా పెండ గోపాల్ కొనసాగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకే ఉన్నాయంటూ 5వ వార్డ్ కౌన్సిలర్ బరిలో పెండ గోపాల్ నేను ఉంటానని తెలిపారు.



# నంద్యాల లో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం.!

**రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్.**

**ఘనంగా శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారం.**

**చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అనిల్ కుమార్.**

**నంద్యాల జజనవరి 04( రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం నంద్యాల బస్టాండ్ సమీపంలో ఉన్న పురాతనమైన, ప్రముఖ గుడి శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థాన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, గౌరవ అతిధులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, రోటరీ జిల్లా మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామ మూర్తి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి ఫరూక్ ను నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఎన్నుకోబడ్డ డాక్టర్ అనిల్ కుమార్ పురోహితుల వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో, మేళ తాళాలతో ఆలయంలోకి తీసుకువెళ్లారు. ముందుగా మంత్రి ఫరూక్, ధర్మకర్తల



మండలి,అతిథులు ఆంజనేయస్వామికి,సీతారామ స్వామికి పూజలు నిర్వహించారు. తదుపరి ప్రమాణ స్వీకార కార్యక్రమం విక్టోరియా రీడింగ్ ప్రాంగణంలో నిర్వహించారు.దేవాదాయ శాఖ నంద్యాల ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేణునాథ రెడ్డి నూతన ధర్మకర్తల మండలి సభ్యులతో పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు.చైర్మన్ గా నంద్యాలకు చెందిన ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ వి.అనిల్ కుమార్ ప్రమాణం చేయగా, సభ్యులుగా పద్మావతి,బజరి, యం.నాగయ్య, ఎ.భారతి, ఎం.గురుబాబు,కె.వెంకటలక్ష్మ, ఎన్.జంబులయ్య,జి. వి. సుబ్బయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. వెదుర్ల రామచంద్రరావు, డాక్టర్ రవి కృష్ణ లు మాట్లాడుతూ నంద్యాలలో ఫరూక్ వివిధ శాఖల మంత్రిగా గత రెండున్నర దశాబ్దాల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తావించి వారి కృషిని కొనియాడారు. వివిధ ఆలయాలలో అభివృద్ధికి వారు చేసిన కృషిని ప్రస్తావించారు. వారి మార్గదర్శకంలో రానున్న కాలంలో నంద్యాల జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎవిఆర్ ప్రసాద్, కందుకూరి శ్రీరామ మూర్తి, జిల్లెల్ల శ్రీరాములు సమావేశంలో ప్రసంగించారు.
మంత్రి ఫరూక్ ను, అతిధులను అనిల్ కుమార్ ఘనంగా సత్కరించారు. చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ ను, సభ్యులను ఐఎంఏ నంద్యాల, మహిళా వైద్య విభాగం,రోటరీ క్లబ్,రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్, లయన్స్ క్లబ్, కళారాధన, దివ్యాంగుల జిల్లా సంక్షమ సంఘం ప్రతినిధులు శాలువా పూలమాలతో సత్కరించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం కమిటీ సభ్యులు చిట్టిబోట్ల భరద్వాజ శర్మ, జిల్లెల్ల శ్రీదేవి, డాక్టర్ అనిల్ కుమార్ సతీమణి డాక్టర్ హరిత, రాజేష్ ( బుజ్జి), సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు,కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, నంద్యాల మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, తెలుగుదేశం పార్టీ నాయకులు జాకీర్, తులసీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వైద్యులు,రోటరీ క్లబ్ సభ్యులు , పట్టణ ప్రముఖులు, ఆంజనేయ స్వామి దేవాలయ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం

## రేపటి భావితరాలకు బాసట

### యువ నాయకుడుచిట్టిబాబు( సత్యనారాయణ)

**ఆందోల్ ప్రతినిధి జనవరి 4( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక మున్సిపల్ ఎన్నికల సమరం నేనా అంటే నేను అంటూ ఇప్పుడే ఎవరికివారు యమునా తీరే అన్న చందంగా స్థానిక మున్సిపల్ లో రాజకీయ పార్టీల హడావిడి మొదలైంది ముఖ్యంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆశీస్సులతో అధికార కాంగ్రెస్ పార్టీ అండదండలతో ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా రాత్రి పగలు తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ పలకరించే నాయకుడిగా లీడర్ గా కాదు సేవకుడిగా ముందుండి ఏ పని నైనా తన పనిగా భావించి ప్రజల సమస్యలు తీర్చడంలో ముందు వరుసలో ఉండే నాయకుడు కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్ పదవిని యువ నాయకులుగా ఉన్న అందరికీ అందుబాటులో ఉండే నాయకునికి పట్టం కట్టాలని మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు ఆలోచన చేస్తా ఉన్నారు అందులో ముందు వరుసలో చిట్టిబాబు కనబడుతున్నారు ఓటర్ మహాశయుల నిర్ణయంపై ఎవరు చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటారని ప్రజల మధ్యలో గుసగుసలు వినబడుతున్నాయి



# నేడు శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం



## -నెల అంతా సందడి -ఆడపడుచుల కళ కళలు





ఎమ్మిగనూరు,జనవరి 4, (రిపబ్లిక్ న్యూస్)

నీలకంఠరా దేవా..దీన బాంధవ రావా..మమ్ము కావరా..అని అనునిత్యం ముక్కులిడితూ నీలకంఠుడిని ప్రార్థించి పూజలు చేసే జనులకు పండుగ పర్వదినాన్ని జరుపుకునే సమయం ఆసన్నమైంది.పంచ దినములు జరిగే శ్రీ నీలకంటేశ్వర స్వామి రథోత్స ఉత్సవాలు 3 తేదీ నుండి ప్రారంభమయ్యాయి.ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభమై ఐదు రోజులపాటు అత్యంత రమనీయంగా, కమనీయంగా,వైభవోపేతంగా జరుగుతాయి.మొదటి రోజైన శనివారం 3వ తేదీ పుష్య శుద్ధ పౌర్ణమి రాత్రి 9 గంటలకు స్వామి వారి పుష్ప రథోత్సవం,అదే రోజు రాత్రి 8 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం జరుగును.ఈనెల 4అదివారం పుష్య బహుళ పాద్యమి రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరుకు ప్రభావళి మహోత్సవం మహోత్సవం జరుగును.ఈ ఉత్సవానికి హాజరైన భక్తులకు ఆలయం వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తారు.మరుసటి రోజు 5వ తేదీ సోవారం పుష్య విధియ సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు స్వామి వారి రథమహోత్సవం జరుగును. ఉత్సవ మూర్తి అయిన నీలకంఠేశ్వర స్వామిని సతీ సమేతంగా మహా రథంపై కొలువుదీర్చి సాయంత్రం 6 గంటలకు రథాన్ని లాగుతారు.రథశాల నుండి శ్రీ మార్కండేయ స్వామి ఆలయం వరకు మహాభారతం సాగుతుంది.అక్కడ పూజల అనంతరం మహాభారతాన్ని యధాస్థానానికి చేరుస్తారు.ఈ మహారథాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యేందుకు ఎమ్మిగనూరు నుండే కాకుండా కర్ణాటక,తమిళనాడు,మహారాష్ట్ర నుండి భక్తులు తండోపతండాలుగా చేస్తారు.మరుసటి రోజు 6వ తేదీ మంగళవారం పుష్య బాద్రపద విదియ రాత్రి 9 గంటల నుండి12గంటల వరకు హాస్యవళి మహోత్సవం ఉంటుంది. మరుసటి రోజు 17వ తేదీ బుధవారం పుష్య బహుళ చవితినాడు తీర్థ వలి మహోత్సవం జరుగును.ఈ కార్యక్రమంలో పండితులకు సన్మానం జరుగును.దీంతో శ్రీ నీలకంటేశ్వర స్వామి రథోత్సవం ఉత్సవాలు ముగుస్తాయి.ఉత్సవాల సందర్భంగా తేరు బజార్లో మునిసిపాలిటీ వారు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తారు.మహారథోత్సవం నాడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

### తేరుబజార్లో రకరకాల దుకాణాలు

నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా తీరుబజార్లో వివిధ రకాల వ్యాపారాల దుకాణాలు వెలుస్తాయి.ఇందులో మిఠాయి,ఆట వస్తువులు, వంట పాత్రలు,కుంకుమల,బొమ్మలు,గాజుల దుకాణాలు ఉంటాయి.ఇవన్నీ మాసం రోజులు పాటు వెలుస్తాయి.దుకాణాలు వేసుకునేందుకు ఉత్సవ కమిటీ వారికి నెలకు రుసుం చెల్లిస్తారు. ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాల్లోని పల్లె ప్రజలు తీరుబజార్లో దొరికే వంట పాత్రలు ఇత్తడి పాత్రలు ట్రంకు పెట్టెలు భారీగానే కొనుగోలు చేస్తారు. జాతరకు వచ్చిన సందర్భంగా జనం కాసులను లెక్కచేయకుండా విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ సంతోషపడు తుంటారు.

### మాసమంత తేరుబజారులో సందడి

నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం 5వ తేదీన ముగిస్తుంది.అంతటితో స్వామివారి మహోత్సవం ముగుస్తుంది.కానీ మాసం రోజులపాటు తీరుబజార్లు సందడి ఉంటుంది. జాతరకు వచ్చిన ఆడపడుచులు దుకాణాలను కచ్చితంగా సందర్శిస్తారు వారితో పాటు వచ్చిన అన్నలు గాజులు వేయిస్తుంటారు ఇలా వచ్చిన బంధువులు అడపా దడపా తిరిగి వెళ్లడానికి మాసం రోజులు పడుతుంది మాసం రోజులపాటు ఎవరో ఒకరు నిత్యం తీరుబజార్లోని దుకాణాలలో వస్తువులు కొనుగోలు చేస్తారు తరతరాలుగా స్టీల్ సామాన్ల దుకాణం కచ్చితంగా గెలుస్తుంది ఇందులో ఇంటికి సంబంధించిన సామాన్లతో పాటు పెద్ద పెద్ద శుభకార్యాలకు అవసరమైన సామాన్లు కూడా సరసమైన ధరకు లభిస్తాయి ఈ దుకాణం దాదాపు రెండు నెలలపాటు ఉంటుంది.మార్కండేయ స్వామి ఆలయం వద్ద ఉయ్యాలలో రంగులరాట్నాలు ఏర్పాటు చేస్తారు.గత కొద్ది సంవత్సరాలుగా సోమేశ్వర టాకీస్ వద్ద జాయింట్ వీలర్,మ్యాజిక్ చైర్ వంటివి జనాన్ని ఎంతగానో ఆకర్షిస్తాయి.పిల్లలు,పెద్దలు మాసం రోజుల్లో కనీసం నాలుగైదు జాతరలోని దుకాణాలను సందర్శిస్తారు.పిల్లలకు ఇష్టమైన బొమ్మలు కనిపించడం మిఠాయిలు కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తుంది.మాసం రోజులపాటు దుకాణాలు కిటకిటలాడుతాయి. వ్యాపారాలు జోరుగా సాగుతాయి.అందువల్లనే ఎక్కడ నుండో వ్యాపారులు ఇక్కడికి వచ్చి జాతరలో దుకాణాలు వేసుకుంటారు.

### రథోత్సవం కులమతాలకతీతం

ఎమ్మిగనూరు నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం అంటే కుల మతాలకు అతీతం.అన్ని కులాల వారు రథోత్సవ పండగను నిర్వహిస్తారు.పంచభక్ష పరమాన్నాలు చేసుకుని ఆరగిస్తారు.ఇళ్లకు బంధువులకు తోబుట్టువులకు రెండు మూడు రోజులపాటు విందు భోజనాలు పెడతారు.ఆ తర్వాత వారికి స్తోమతను పట్టి చీరలు జాకెట్లు పెట్టి పంపుతారు.ఎమ్మిగనూరు జాతర అనగానే పిలవగానే బంధువులు ఎంతో సంతోషంగా వస్తారు. నీలకంఠేశ్వర స్వామి రథోత్సవాన్ని తిలకించడం బంధువులకు ఎంతో ఆనందాన్నిస్తుంది.

### ఆడపడుచుల కిలకిలలు కళకళలు

ఎమ్మిగనూరు శ్రీ నీలకంటేశ్వర స్వామి రథోత్సవం అంటే ఆడపరచుల పండుగ అనేది ఆనవాయితీ. ఏ పండుగకు ఆడపడుచులను పిలిచినా పిలవకపోయినాజాతరకు మాత్రం ఆడపడుచులను కచ్చితంగా ఆహ్వానిస్తారు. అన్నలు పిలవడమే తరువాయి ఎక్కడున్నా అక్కచెల్లెమ్మలంతా రెక్కలు కట్టుకొని జాతరకు వాలిపోతారు.ఉన్నన్ని రోజులు పిండి వంటలు మాంసాహారాలు భుజించి అన్నయ్యల ఇండ్లను కళకళలాడిస్తూ కిలకిల ధ్వనాలతో సందడి సందడి చేస్తారు.అనంతరం అన్నయ్యలు ఆడపడుచులకు వారి స్తోమతను బట్టి చీరో,శారో పెట్టి జాతరలో గాజులు వేయించి మిఠాయి పొట్లాలు కట్టించి మెట్టినింటికి సాగనంపుతారు

---

# జనాలకోసం పుట్టిన పార్టీ

# జన సేన పార్టీ





## సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలి

### జనసైనికులు అంటే పవన్ కళ్యాణ్ కు అమితమైన అభిమానం.

- కార్యకర్తల సంక్షమం కోసం అధినేత నిరంతరం శ్రమిస్తారు
- జనసేన కార్యకర్తలకు ఓర్పు,సహనం అవసరం గురు బాబుకు జనసైనికుల మద్దతు- కొణిదల సునీల్



నంద్యాల జనవరి 4 ( రిపబ్లిక్ న్యూస్) :

జనాలకోసం పుట్టిన పార్టీ జనసేన,సంక్షమ కార్యక్రమాలు ప్రజల్లో కి తీసుకొని పోవాల్సిన బాధ్యత జనసైనికులకు ఉందని జన సేన పార్టీ సమన్వయ కర్త కొణిదల సునీల్ పేర్కొన్నారు.నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లో బి9 గ్రాండ్ హోటల్ లో జనసేన నాయకులు మారాసు గురుబాబు, దండు మురళీకృష్ణ అధ్వర్యలో నిర్వహించిన కాఫీ విత్ కార్య కర్త అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా , ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి,భవనాసి వాసు,కొణిదల సునీల్, బొజ్జ శేషు, భాస్కర్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

..జన సేన అధినేత పవన్ కళ్యాణ్ పట్టుదలను చూసి ప్రజలు పార్టీలో చేరుతున్నారు.జనాలకు సేవ చేయాలనే పార్టీ జన సేన పార్టీ అన్నారు

నిరంతరం ఆయన ఆలోచనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు.ఎన్నికల్లో పార్టీలో ఎంతమందికి సీట్లు ఇచ్చారో వారందరూ గెలిచి చరిత్ర సృష్టించారు అని పేర్కొన్నారు..జన సేన కార్య కర్తలకు ఓర్పు,సహనం అవసరం అన్నారు.

.మన ప్రాంతాల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి,కొద్ది రోజులు ఓర్పుతో పార్టీని అభివృద్ధి తీసుకొని పోవాలి.

,రాబోయే కాలంలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయి అన్నారు.

.సేవ రాజకీయాలు చేసే నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు.కౌలు రైతులను ఆదుకున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు.నందికొట్కూరు నియోజక వర్గంలో పిట్టల దొర మా నాయకుడిని విమర్శిస్తున్నారు, ఇంటిపేరు కొణిదెల కావడంతో మా నియోజకవర్గంలోని కొణిదెల గ్రామంలో ప్రజలను, రైతులను ఆదుకున్నారన్నారు.

నందికొట్కూరు లో వైసిపి నాయకులు పైసా ఖర్చు పెట్టకుండా ఉండే నాయకులు సైతం విమర్శలు చేయడం తగదన్నారు. జనసేన పార్టీలో ఎందుకు చేరారు అని కొందరిని అడిగారు.ప్రస్తుత రాజకీయాల్లో కంటే విభిన్న మార్గాలు కనిపించడంతో పార్టీలో చేరుతున్నారన్నారు.జనసైనికులు పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూపించే బాధ్యత మన పై ఉందన్నారు.2014 నుంచి పార్టీ పెట్టీ ఎన్నో కష్టాలు పడ్డారన్నారు.చంద్ర బాబును అరెస్ట్ చేసినప్పుడు పవన్ కళ్యాణ్ పవర్ చూపించారన్నారు.వైసిపి నీ ఎన్నికల్లో అదక్ పాతాళానికి తొక్కరన్నారూ.నంద్యాలలో పార్టీ బలోపేతం కావడం ముఖ్య ఉద్దేశం.ప్రతి కార్య కర్త ఊహించని రీతిలో అడుగులు వేయాలన్నారు. ఏడాదిలో ఎన్నో పరిణామాలు చోటుచేసుకుంతయన్నారు.సంస్థాగత ఎన్నికలు విజయమే ధ్యేయంగాగడప గడప కు కార్యకర్తలు ముందుకు పోవాలన్నారు.ప్రపంచం లో అందరూ జన సేన పార్టీ వైపు చూస్తున్నారన్నారు. గ్రూపు ఇజం చేసుకోవద్దు అందరూ కలసికట్టుగా పార్టీని బలోపేతం వైపు దృష్టి పెట్టాలన్నారు.సమస్యలను కలిసికట్టుగా సాధించేందుకు మంత్రి, ఎమ్మెల్యే ,ఎంపీ లతో కలవాలన్నారు.జన సేన పార్టీలో అందరూ కలిసి కట్టుగా ఉంటే నేతలు మనము చెప్పే పనులు చేస్తారన్నారు....కులమతాలకు అతీతంగా కలిసి పార్టీని ముందుకుటేసుకొని పోవాలన్నారు

రాజకీయాల్లోకి వచ్చి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం రియల్ లైఫ్ వదులుకున్నారన్నారు.

.నిజాయితీగా పని చేస్తే పదవులు వెతుక్కుంటూ వస్తాయి అన్నారు.

ఐక్యమత్యం గా పని చేస్తే పదవులు వస్తాయన్నారు.

చులకనగా మాట్లాడేవారు,మనల్ని గౌరవించే విధంగా చేసుకునే పరిస్థితి కల్పించుకోవాలన్నారు. జనసైనికులు, వీర మహిళలు అంటే పవన్ కళ్యాణ్ కు అమితమైన అభిమానం అన్నారు.కార్యకర్తల సంక్షమం కోసం నిరంతరం పనిచేసే నాయకుడన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో జన సేన కార్యకర్తలు బలంగా ఉన్నా అధిష్టానం దృష్టికి వెళ్లకపోవడంతో కొద్దిగా కష్టాలు ఉన్నాయని కొందరు కార్యకర్తలు చెప్పుకొచ్చారు.ఏడాదిలో మార్పులు జరుగుతాయని త్వరలో నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడానికి కమిటీలు వేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com